క్లుప్తంగా

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ ఆశీర్వాదం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులలో 40 సీట్లు ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 25లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రింట్, పదో తరగతి మెమో, ఆధార్‌కార్డుతో పాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు పాఠశాలలో అందజేయలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వలిగొండ : పట్టణ కేంద్రంలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్ కో ఏఈ మచ్చేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల రిపేర్ చేయనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహరించాలని ఆయన కోరారు.

నర్సరీల పరిశీలన

భువనగిరి : మండలంలోని వడపర్తి, మన్నెవారి పంపు, హన్మాపురం గ్రామాల్లోని నర్సరీలను శుక్రవారం ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమానికి మొక్కలు సిద్ధం చేయాలన్నారు. ఆయన వెంట పలువురు సిబ్బంది తదితరులు ఉన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

యాదగిరిగుట్ట రూరల్: ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీఓ కారం ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాళ్ల జనగాం, జంగంపల్లి, దాతర్‌పల్లి గ్రామాల్లో పర్యటించి, ఉపాధిహామీ పనులు, నర్సరీలను పరిశీలించారు. కూలీల హాజరుశాతం, పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బస్ సర్వీస్‌లను పునరుద్ధరించాలని వినతి

మోటకొండూర్: మండల కేంద్రానికి గతంలో వచ్చే బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతూ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య శుక్రవారం డిపో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట ఎగ్గిడి కృష్ణ, దూదిపాల రవీందర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, సునీల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దుచేయాలని..

భూదాన్‌పోచంపల్లి : అక్రమ రిజిస్ట్రేషన్‌లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం కాంగ్రెస్ కోర్‌కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో సూపరిండెంట్ నాగలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోర్‌కమిటీ కన్వీనర్ భారత లవకుమార్ మాట్లాడుతూ మున్సిపల్ భూమిని కొందరూ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గునిగంటి వెంకటేశ్, కుక్క కుమార్, ముప్పిడి శ్రీనివాస్, రుద్ర చందు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

మోత్కూరు : ఈ నెల 22న భువనగిరిలో నిర్వహించనున్న రెడ్ల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు లింగాల జైపాల్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పైళ్ల సోమిరెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, మోహన్ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడి పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ఆత్మకూరు(ఎం): నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అయిదుగురు విద్యార్థులు, కూరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను శుక్రవారం ఆయా గ్రామాల సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి,కె. శ్రీనువాసరెడ్డి అభినందించారు.

బొడ్డుగూడెం వీఆర్‌ఏ మృతి

అడ్డగూడూరు : మండల పరిధిలోని బొడ్డుగూడెం గ్రామానికి చెందిన వీఆర్‌ఏ రేఖల రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం రాములు మృతదేహానికి తహసీల్దార్ దశరథ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, వీరన్న, యాదగిరి, వీరస్వామి, బాలస్వామి ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

అడ్డగూడూరు : రోడ్డు ప్రమాదంలో ముగ్గురితో గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలో డి.రేపాక గ్రామ శివారులో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డి.రేపాక గ్రామానికి చెందిన ఒర్రె యాదయ్య మరో ఇద్దరితో కలిసి హైదరాబాద్‌లోని కొనుగోలు చేసిన అశోక్ లీలాండ్ వాహనాన్ని గ్రామానికి తీసుకువస్తున్నాడు. మార్గమధ్యలో గ్రామ శివారులో రోడ్డుపై నిలిపి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న యాదయ్యతో పాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించారు.

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

- ఇప్పటికీ బీటీ రోడ్లకు నోచుకోని పలు గ్రామాలు
- కంకర తేలిన రోడ్లతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



కంకర తేలి అధ్వానంగా ఉన్న హాజీపూర్ రోడ్డు



మాచన్‌పల్లికి వెళ్లే రోడ్డు..

బొమ్మలరామారం : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. కొన్ని గ్రామాలు నేటికీ బీటీ రోడ్లకు నోచుకోలేదు. కంకరతేలిన గుంతల రోడ్లలో ఏళ్లకాలంగా ఆ యా గ్రామాల ప్రజలు నరకం చూస్తున్నారు. కనీసం నడిచేందుకు కూడా వీలులేని దుస్థితిలో రోడ్లు ఉన్న పట్టించుకునే వారు కరువయ్యారని పలువురు వాపోతున్నారు. మండలంలోని హాజీపూర్ నుంచి మైలారం కింది తండా మీదుగా మీది తండా వరకు గల మెటల్ రోడ్డంతా కంకరతేలింది. ఈ రోడ్డు వెంట ప్రయాణించాలంటేనే ప్రయాణికులు జంకుతున్నారు. హాజీపూర్ నుంచి మాచన్ పల్లి వరకు గల మెటల్ రోడ్డు, మాచన్‌పల్లి బస్టాండ్ నుంచి హాజీపూర్ వరకు గల రోడ్డు మరీ అధ్వానంగా తయారైంది.

అడుగడుగునా గుంతలే..

మండల కేంద్రం నుండి మల్యాల వరకు, పెద్ద పర్వతాపూర్ మెట్టు మైసమ్మ కమాన్ వరకు గల బీటీ రోడ్డంతా గుంతలమయంగా మారింది. తిర్మలగిరి చౌరస్తా నుంచి బీబీనగర్ మండలం జియాపల్లి వరకు గల రోడ్డు కంకర తేలి మట్టి రోడ్డును తలపిస్తుంది. మండలంలోని చీకటిమామిడి గ్రామం నుంచి మర్యాల మీదుగా భువనగిరి మండలం వడపర్తి వరకు గల రోడ్డు గుంతలుపడడంతో రోడ్డుపై ప్రయాణం నరకాన్ని తలపిస్తుందని పలువురు వాపోతున్నారు. మైలారం గ్రామం నుంచి మేడిపల్లి, ఫకీర్‌గూడ మీదుగా భువనగిరి మండలం తాజ్‌పూర్ వరకు గల బీటీ రోడ్డు , మండల కేంద్రం నుండి హాజీపూర్ గ్రామం వరకు బీటి రోడ్డు ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోలేదు. గోవింద్ తండా నుంచి తుర్కపల్లి మండలం మాధాపూర్ వరకు గల రోడ్డు పరిస్థితి మరీ దారుణం. గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లే రోడ్లన్నీ అధ్వానంగా ఉండడంతో ఆయా గ్రామాల నుంచి ప్ర జలు అత్యవసర పరిస్థితుల్లో పట్టణానికి వెళ్లాలంటే వారు పడే బాధలు వర్ణనాతీతం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అధ్వానంగా ఉండే రహదారులకు మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బీటీ రోడ్డు వేయాలి



మాచన్‌పల్లి గ్రామానికి ఉన్న మెటల్ రోడ్డు అధ్వానంగా తయారైంది. కంకరతేలడంతో ఈరోడ్డు వెంట ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. గ్రామం మీదుగా తిర్మలగిరి చౌరస్తా వరకు బీటి రోడ్డు మంజూరై రెండేళ్ల గడుస్తున్న పనులు ప్రారంభం కాలేదు. జిల్లా, మండల కేంద్రాలకు వెళ్లె తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి బీటి రోడ్డు వేయాలని కోరుతున్నాం.

– వట్టిపల్లి సుదర్శన్, మాచన్‌పల్లి

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

మోత్కూరు : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ కె.వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని పాటిమట్ల రైతు వేదికలో మోత్కూరు, అడ్డగూడూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారులకు, ఎరువుల దుకాణాల డీలర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఎరువుల దుకాణాలను సందర్శించి అన్ని రకాల స్టాక్ రిజిష్టర్‌లను పరిశీలించారు. ధరల బోర్డులను విధిగా రైతులకు కనిపించే విధంగా ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ స్వప్న, ఏఈఓలు అశోక్, గోపి, సైదులు పాల్గొన్నారు.

మోటకొండూర్: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఓ సుబ్బూరి సుజాత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎస్సై దేవేందర్, ప్రభాకర్ గౌడ్, మధు, గోపి, నరేందర్ పాల్గొన్నారు.



మోటకొండూర్ : స్టాక్ రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ సుబ్బూరి సుజాత

ఆత్మకూరు(ఎం): నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ దొమ్మేటి నాగరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. రాచకొండ సీపీ ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం స్టాక్ రిజిష్టర్‌లను పరిశీలించారు. ఆయన వెంట వ్యవసాయశాఖ సిబ్బంది ఉన్నారు.

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

భువనగిరిటౌన్: మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం యాదవ, కుర్మ జేఏసీ ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి బేషరత్‌గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొట్ల స్వామి, నక్కల చిరంజీవి, పుట్ట వీరేష్, పరమేష్, శ్రీను, సతీష్, సత్యనారాయణ, శ్రీను, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



సంస్థాన్ నారాయణపురం: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్‌ఏలు

చౌటుప్పుల్ : వీఆర్‌ఏలకు పేస్కేల్ ఇచ్చేందుకు ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కొమ్ము నర్సింహ్మా, భిక్షపతి, పారిజాత, మమత, జ్యోతి, కరుణాకర్, జైహింద్, కల్పన, రేణుక, రాధిక పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: వీఆర్‌ఏల సర్వీస్ క్రమబద్ధీకరిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కేసీఆర్ చిత్రాపటానికి పాలభిషేకం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బాజా వెంకటేష్, కొండ రాజేందర్, శ్రీశైలం, ధన్వంత్, బాలకృష్ణ, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

మోత్కూరు: వీఆర్‌ఏలకు పే స్కేల్ వర్తింపజేస్తూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ వీఆర్‌ఏలు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల జిల్లా కోకన్వీనర్లు రవి, సైదులు, మాధవి, సంపత్, శ్రీకాంత్, సూరారం యాదయ్య, నర్సయ్య, పెద్దులు, బలరాములు, పరశురాములు, ఉమ, జమీలా, కిరణ్, కిషోర్, నూర్, శ్రీను, అన్నెపు యాకు, ఎల్లయ్య, మత్స్యగిరి, సైదులు, రజనీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలువురు వీఆర్‌ఏలు శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు పాలడుగు సంజీవ, ఎండి.మహబూబ్‌అలీ, భాస్కర్, యాదగిరి, శివ, స్వామి, రాజు, అండాలు, బాలమణి, శంకర్, అనిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

ధర్మారెడ్డిపల్లి కాలువ ఆధునీకీకరణ పనులు పూర్తి చేయిస్తా

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : ధర్మారెడ్డిపల్లి ఆధునికీకరణ పనులు పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని లోతుకుంట, సాగుబావిగూడెం శివారుల్లో నిలిచిపోయిన ధర్మారెడ్డిపల్లి ఆధునికీకరణ పనులను, కాలువకు పడిన గండ్లను పరిశీలించారు. అనంతరం ధర్మారెడ్డిపల్లి కాలువగండ్ల పూడ్చివేత, లోతుకుంట సుందరీకరణకు అవసరమైన ఎస్టిమేట్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయనవెంట ఈఈ బొడ్డు సురేందర్, సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, నాయకులు కర్రె రమేష్, ఎడ్ల నరేందర్‌రెడ్డి, ఎడ్ల సురేందర్‌రెడ్డి, పాశం సతీష్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ధర్మారెడ్డిపల్లి కాలువ గండిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

తుర్కపల్లి: ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలానికి చెందిన నాయీ బ్రాహ్మణులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో షేవింగ్, కటింగ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాయీ బ్రాహ్మణులకు రాజకీయంలో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ ప్రతిభారాజేశ్‌నాయక్, సర్పంచ్ బానోత్ బిచ్చునాయక్, మండల ఉపాధ్యక్షుడు రాజారాంనాయక్, అసద్‌బేగ్, వెంకటేశ్, అయిలయ్య, వెంకటేశ్, మహిపాల్‌రెడ్డి, పత్తిపాటి హన్మంత్‌రావు, శేఖర్‌రెడ్డి, సాయి పాల్గొన్నారు.



నాయీబ్రాహ్మణులకు షేవింగ్, కటింగ్ కిట్లు అందజేస్తున్న బీర్ల అయిలయ్య

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

వలిగొండ. : మండలంలోని పులిగిల్లకు చెందిన మాజీ సర్పంచ్ వేముల మల్లయ్య ఇటీవల మృతిచెందాడు. మృతుడి కుటుంబాన్ని శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. అనంతరం రూ.40 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ , సత్తిరెడ్డి , సహదేవ్ , వెంకటేశం, పాశం స్వామి, బీరప్ప చంద్రారెడ్డి సంగపాక మధు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

చౌటుప్పుల్ : పట్టణ కేంద్రానికి చెందిన దోర్నాల వినోదకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.28వేల చెక్కును శుక్రవారం మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ మాజీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మల్లేష్, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన గౌని సంగమేశ్వర్‌కు సీఎంఆర్ ఎఫ్ నుంచి మంజూరైన రూ.28 వేలు, బద్దం చంద్రయ్యకు మంజూరైన రూ.60వేల చెక్కులను శుక్రవారం సర్పంచ్ దొడ్డి అలివేలు, ఎంపీటీసీ మొగిలిపాక యాదగిరి అందజేశారు. కార్యక్రమంలో మాధవరెడ్డి, గరిసె జంగయ్య, రాము, యాదగిరి, శంకరయ్య, పరమేష్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

చౌటుప్పుల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలోని 4, 6వ వార్డుల్లో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు విజయలక్ష్మీబాలరాజు, నాగరాజు, వెంకటయ్య, చిరంజీవి ఉన్నారు.

అనిల్‌కుమార్‌కు సన్మానం

భువనగిరి : దక్షిణకొరియాలో జరిగిన ఏషియన్ పసిఫిక్ మాస్టర్ గేమ్స్–2023లో పతకాలు సాధించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్‌కుమార్‌ను శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అమరేందర్, రాజేందర్‌రెడ్డి, కిష్టయ్య ఉన్నారు.

ల్యాప్‌టాప్ అందజేత

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లికి చెందిన నాగెళ్లి సుధాకర్ కుమారుడు నాగెళ్లి అభిరామ్ కు శుక్రవారం గూడూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన ల్యాప్‌టాప్‌ను బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి అందజేశారు.

కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఎర్ర వెంకటేశం

సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా గుజ్జ గ్రామానికి చెందిన వెంకటేశాన్ని నియమిస్తూ శుక్రవారం ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి ఉత్తర్వులు జారీ చే శా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు న్యాయ చైతన్య సదస్సు

భువనగిరి : భువనగిరిలో శనివారం న్యాయ చైతన్య సదస్సు నిర్వహించనున్నట్లు ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మురళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా కార్మిక శాఖ, సీఎస్‌సీ హెల్త్ సర్వీస్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రిటైర్డ్ పెన్షనర్స్ భవనంలో ఉదయం 9.30 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమానికి అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

జర్నలిస్టు శంకర్‌ను అరెస్టు చేయడం తగదు

ఆలేరురూరల్ : జర్నలిస్టు శంకర్‌ను అరెస్టు చేయడం తగదని అఖిలపక్ష నాయకులు అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేష్, జహంగీర్, సుభాష్, నరేష్, ఇక్బాల్, ఎజాజ్, వెంకటేష్, పాల్, తులసయ్య, రాజేష్, లోకేష్ పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య ప్రజల మనిషి

మోత్కూరు : ప్రజల మనిషి పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి అన్నారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో సీపీఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యుడు రాచకొండ రాములమ్మ, నాయకులు లక్ష్మి, మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహ, అలివేలు పాల్గొన్నారు. మండలంలోని పాలడుగు గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజ్, వడ్డేపల్లి లక్ష్మణ్, లక్ష్మి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు కూరెళ్ల, పల్లెర్లలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి వేముల భిక్షం, గోపాల్‌రెడ్డి, గోవర్ధన్, గుండెబోయిన స్వామి, బాషబోయిన బుగ్గయ్య, రాములు, రాంరెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మంగ నర్సింహులు, జిల్లా కమిటీ సభ్యుడు బబ్బూరి పోశెట్టి, మండల కార్యదర్శి బబ్బూరి శ్రీనివాస్, కటికాల రామచంద్రం, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.



రాజాపేట : పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండీ పాషా, గంగదేవి సైదులు, బండారు నర్సింహ, బత్తుల శ్రీశైలం, ధర్మయ్య, తడక మోహన్, బాలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, దాసు, శ్రీకాంత్, శంకర్ రెడ్డి, రాజు, యాదయ్య, వీరేశం పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని సంగం , వర్కట్‌పల్లి , ఎం తుర్కపల్లి గ్రామాల్లో శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సిర్పంగి స్వామి, మెరుగు వెంకటేశం, నమీమంబోయిన జంగయ్య, మెట్టు రవీందర్ రెడ్డి, సీపీఎం నాయకులు పల్సం స్వామి,సల్ల ఐలయ్య, రాధారపు మల్లేశం, కీసరి దామోదర్ రెడ్డి,పబ్బతి మల్లేశం,గోగు కిష్టయ్య, తుమ్మల సంజీవరెడ్డి, నర్సిరెడ్డి,వనం మురళి, కేసాని మల్లేశం,బండిగారి రాములు, బండిగారి శంకరయ్య,చేగురి రాములు,బొక్క వెంకట్ రెడ్డి, బద్దం మల్లారెడ్డి,సల్లా రాజయ్య,వట్టిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

బీబీనగర్: మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు, కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటేష్, శ్రీరాములు, శ్రీనివాస్, బాలయ్య, జంగయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పోతరాజ జహంగీర్, లింగయ్య, తలారి మాతయ్య, కలమ్మ, నర్సింహ, వెంకటేశం , నాగరాజు, నరేశ్, భరత్ కుమార్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : పేదల పక్షపాతి పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, లక్ష్మయ్య, యాదగిరి, ముక్కెర్ల పున్నమ్మ, నాగరాజు, మల్లేష్, బాల్ నర్సింహ, భిక్షపతి, మహేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప బిక్కేరులో చెక్ డ్యాం నిర్మించాలని డిమాండ్ చేస్తూ కొండగడప గ్రామస్తులు చేపట్టిన నిరాహార దీక్ష శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ నీటి పారుదల శాఖ అధికారులు పలుమార్లు సర్వే చేసి ఎస్టిమేషన్లు వేసి ఆర్భాటమైన ప్రచారం చేసి చేతులెత్తేశారని ఆరోపించారు. ఇసుక రవాణా అరికట్టి బోరు బావులలో భూగర్భ జలాలు పరి రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొప్పుల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలో మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి యాదయ్య, జి.రామ్మోహనాచారి, అంబటి విజయ్‌కుమార్, కస్తూరి వీరస్వామి, రమేష్, తిరుపతయ్య, మల్లయ్య, భారతమ్మ, సి.హెచ్.నిర్మల, ఎస్.వెంకటేష్, పుల్లయ్య పాల్గొన్నారు. దీక్షకు తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యుగేందర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు పందుల సురేష్ మద్దతు తెలిపారు.



దీక్షలో పాల్గొన్న కొండగడప గ్రామస్తులు

ఘనంగా కల్యాణ మహోత్సవం

చౌటుప్పల్ : మండల పరిధిలోని తూప్రాన్‌పేట గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సీతా రాముల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించా రు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు. కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తాడూరి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ చక్రం జంగయ్య, ఉపసర్పంచ్ ఏనుగు బాలమణి మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ అల్మాసిపేట కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



తాళిబొట్టు చూపిస్తున్న పురోహితుడు

డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం సమాజానికి అవసరం



మాట్లాడుతున్న రమేష్

భువనగిరి : డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం సమాజానికి అవసరమని విజ్ఞాన దర్శిని అధ్యక్షుడు రమేష్ అన్నారు. శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా పట్టణంలో పీస్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో పాఠ్యాంశంలో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం తొలగింపుపై చర్చాగోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సైన్స్‌ను పూర్తిగా విస్మరించి భావవాదాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. కార్యక్రమంలో పీఎస్ అధ్యయన వేదిక కన్వీనర్ మల్లేశం, నర్సింహ, శ్రీచరణ్, రమేష్, చెన్నయ్య, యాదయ్య, భాస్కర్‌రెడ్డి, వెంకటేష్, రాజేష్, రాజు పాల్గొన్నారు.

సమాచారం లేకుండా కమిటీలు వేయడం సరికాదు

చౌటుప్పల్ : పార్టీ కార్యకర్తలకు, నాయకులకు సమాచారం లేకుండా కమిటీలు వేయడం సరికాదని ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రామచంద్రం అన్నారు. పట్టణ కేంద్రంలోని రాజీవ్‌స్మారక భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇష్టానుసారంగా కమిటీలు వేయడంతో పార్టీ నష్టం కలుగుతుందన్నారు. అధిష్టానం జోక్యం చేసుకుని పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నారు. సమావేశంలో నాయకులు మల్కాపురం నర్సింహ్మా, సామకూర రాజయ్య, వరగంటి రాజేందర్, తీగుల్ల చంద్రయ్య, చెరుకు లింగస్వామి, తాళ్ల రమేష్, పార శ్యామ్, వరగంటి మహేందర్, బొంగు రమేష్, సాతిరి రమేష్, తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

భువనగిరి : మండలంలోని రాయగిరిలో సహృదయ అనాథ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆశ్రమ టీమ్ సభ్యులు మహ్మద్ చోటు, వలీపాషa,రఫీ, ఇంద్ర, యాదమ్మ, రాములమ్మ, రాజు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పునకు ప్రజలు సహకరించాలి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన రహదారికి రోడ్డు వెడల్పునకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, కమిషనర్ సి.శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం స్థానిక కౌన్సిలర్లతో కలిసి ప్రధాన రోడ్డు వెంట ఉన్న ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఇంటింటికి తిరిగి ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన తొలగించుకోవాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, దబ్బెటి విజయరమేష్, వనం స్వామి, కారుపోతుల శిరీషశ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ్మా, పోలినేని ఆనందమ్మ, ఎండీ.షాహిన్‌సుల్తానా, మున్సిపల్ సిబ్బంది ఎడ్ల భీముడు, శ్రీను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ నిర్మాణాన్ని వంద రోజుల్లో పూర్తి చేయాలి

ఆలేరురూరల్ : రైల్వే అండర్‌పాస్ నిర్మాణాన్ని వంద రోజుల్లో పూర్తి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, పడాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, మండల అధ్యక్షుడు రాఘవేంద్ర, బందెల సుభాష్, జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన, కటకం రాజు, కౌన్సిలర్ సంఘు భూపతి, శ్రీనివాస్, రాజు, రమేష్, ఆంజనేయులు, సిద్దులు, ఆనంద్, కీర్తి, వనజారెడ్డి, భాస్కర్, మురళి పాల్గొన్నారు.

మహిళా సమ్మాన్ సేవింగ్ పథకాన్ని వినియోగించుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి సబ్‌డివిజన్ తపాల అధికారి కె. భూమయ్య అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని మహిళా సమ్మాన్ సేవింగ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోస్టుమాస్టర్ శంకర్, బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌లు కరగల్ల కుమార్, కొమ్ము లక్ష్మణ్ పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరం ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 17, 19వ వార్డుల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోషగోని లక్ష్మణ్‌లు వేర్వేరుగా ప్రారంభించారు. ఆ యా కార్యక్రమాల్లో మండల వైద్యాధికారి కాటంరాజు, వైద్యులు జయంత్, పద్మ, డీఈఓలు స్వామి, ప్రణతి, వరకుమారి, శశికళ, అయిలమ్మ, ఎల్లయ్య, సత్తయ్య ఉన్నారు.